# సీనియర్ కమ్యూనిస్టు కా॥అమరలింగం సంస్మరణ సభ



సంస్మరణసభలో మాట్లాడుతున్న కా॥ ఎస్. లక్ష్మారెడ్డి

**రెంటచింతల, 1-10-16:**

గుంటూరుజిల్లా రెంటచింతలలో 21-9-16న మరణించిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కా॥ సురభి అమరలింగం సంస్మరణ సభ స్థానిక శివాలయం కళ్యాణమండపంలో రైతుకూలీసంఘం(ఆం.ప్ర) ఆధ్వర్యంలో జరిగింది. తొలుత సభకు హాజరైన వక్తలు మరియు కుటుంబ సభ్యులంతా కా॥ అమరలింగం చిత్రపటంవద్ద పూలువుంచి జోహార్లర్పించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రైతుకూలీసంఘం (ఆం.ప్ర) గుంటూరుజిల్లా కార్యదర్శి కా॥ పాటిబండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రెంటచింతల ప్రాంత రైతు కూలీ ఉద్యమంలో 'పెద్దతల'గా వ్యవహరించిన కా॥అమరలింగం పాత్రను గుర్తుచేశారు. సిపిఐ(ఎం-ఎల్) జిల్లా నాయకులు కా॥సింహాద్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కా॥అమరలింగం ఆశించిన సమాజంకోసం పూనిక వహించాలన్నారు. ఈ సభలో ఇంకా రైతుకూలీసంఘం (ఆం.ప్ర) జిల్లా నాయకులు కా॥ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, ఓపిడిఆర్ జిల్లా నాయకులు, న్యాయవాది శ్రీ శానంపూడి వెంకటేశ్వరరెడ్డి ఇంకా సిపిఐ, సిపిఐ(ఎం), ఎంసిపిఐ మరియు బిఎస్‌సి పార్టీల ప్రతినిధులు పాల్గొని కా॥ అమరలింగానికి ఘన నివాళులర్పించారు.

oooo